మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :363 ఎడిటర్: గౌడిశాల సోమయ్య సోమవారం 02-06-2025 పేజీలు :8 వెల : 3 రూ

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066




దేశంలో మరోసారి అడుగుపెట్టిన కరోనా రక్కసి.. అంతకంతకూ విజృంభిస్తోంది. పదులు, వందలుగా ఉన్న కేసులు.. ఇప్పుడు వేలకువేలుగా పెరిగిపోవడం చూస్తుంటే.. అది నిజమే అనిపిస్తోంది. దేశవ్యాప్తంగా 685 కొత్త కరోనా కేసులు నమోదు కాగా%ొ% మొత్తం బాధితుల సంఖ్య 3, 395కి పెరిగింది. కొత్తగా జనవరిలో మొదలైన కరోనా వ్యాప్తి వల్ల.. ఇప్పటివరకూ 26 మంది ప్రాణాలు కోల్పోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది.కేసుల్లో కేరళదే టాప్ ప్లేస్

కొవిడ్ 19 యాక్టివ్ కేసులు ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో.. కేరళ టాప్ ప్లేసును దక్కించుకుంది. ప్రస్తుతం ఆ రాష్ట్రంలో 1,336 యాక్టివ్ కేసులు ఉండగా.. ఆ తర్వాతి స్థానంలో 467 కేసులతో మహారాష్ట్ర, 375 కేసులతో ఢిల్లీ 265 కేసులతో గుజరాత్, 234 కేసులతో మన పక్కరాష్ట్రం కర్నాటక.. 205 కేసులతో వెస్ట్ బెంగాల్.. టాప్ ఫైవ్ జాబితాలో ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో కరోనా ప్రభావం పెద్దగా కనిపించడం లేదనే చెప్పాలి.ఎప్పటికప్పుడు కేంద్రం మానిటరింగ్

కొవిడ్ కేసులు ఒక్కసారిగా పెరగడమే కాదు, వైరస్ కారణంగా మృతిచెందుతున్నవారి సంఖ్య కూడా అంతకంతకూ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. అందుకే పరిస్థితులను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. వైరస్ ప్రభావం చాలా తక్కువ స్థాయిలోనే ఉందనీ.. బాధితులందరికీ ఇంటి దగ్గరే నయమైపోతోందనీ అధికారులు చెబుతున్నారు. భయపడాల్సిన అవసరం లేదంటూ ప్రజలకు భరోసా ఇస్తున్నారు. పాజిటివ్ కేసుల శాతం 13.8గా ఉంటే.. డెత్ రేట్ 1.7శాతంగా ఉన్నట్టు ప్రస్తుత లెక్కల ప్రకారం స్పష్టమవుతోంది.

మొదటి మూడు పాతవే, నాల్గోదే కొత్తది

పశ్చిమ, దక్షిణ ప్రాంతాల్లో జన్యు శ్రేణి తక్కువ తీవ్రత కలిగిన ఓమిక్రాన్ సబ్‌వేరియంట్‌ల కారణంగా ఇన్ఫెక్షన్ పెరుగుదల కనిపిస్తోందని.. %×జవీ=% నిపుణులు అంచనా వేస్తున్నారు. నాలుగు ఓమిక్రాన్ సబ్‌వేరియంట్‌లు %ాఖీ.7, శఖీ+, జీచీ.1, చీదీ%.1.8.1లు ప్రస్తుత ఇన్‌ఫెక్షన్‌కు కారణమవుతున్నట్టు నిర్ధారించారు. వీటిలో మొదటి మూడు, తరచుగా కనిపిస్తాయనీ.. నాలుగోది మాత్రమే కొత్తగా వచ్చిచేరినట్టు చెబుతున్నారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తున్నామంటున్న ఎక్స్‌పర్ట్స్.. అప్రమత్తత అవసరం అయినప్పటికీ, మరీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేస్తున్నారు

## సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్సీ కవిత సంచలన లేఖ..



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన లేఖ రాశారు. జీహెచ్ఎంసీలో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్, ఇన్‌స్టంట్ రిపేర్ టీమ్స్ టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వర్షాకాలంలో చేపట్టాల్సిన ఎమర్జెన్సీ పనుల టెండర్లలో కొందరు అధికారులు తమకు అనుకూలంగా ఉన్న సంస్థలకు లాభం చేకూర్చేందుకు ప్రయత్నిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయని అన్నారు. తెలంగాణకు చెందిన బీసీ కాంట్రాక్టర్లకు నష్టం చేసేలా జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఒక విదేశీ సంస్థకు చెందిన వాహనాలు మాత్రమే ఈ పనుల కోసం వినియోగించేలా నిబంధనలు రూపొందించారని వెల్లడించారు ఎమ్మెల్సీ కవిత. ఆ సంస్థకు హైదరాబాద్‌లో రెండు షోరూములు మాత్రమే ఉన్నాయని ఎమ్మెల్సీ కవిత వివరించారు. ఆ షోరూంల నిర్వాహకులు తెలంగాణకు చెందిన కాంట్రాక్టర్లతో ఎంఓయూ చేసుకునేందుకు ససేమిరా అంటున్నారని చెప్పారు. తెలంగాణ కాంట్రాక్టర్లు కర్నాటక షోరూంల డీలర్ల నుంచి ఎంవోయూలు తెచ్చుకున్నా వాటి ఫిజికల్ కాపీలు తక్కువ వ్యవధిలో తెచ్చి ఇవ్వాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నారని అన్నారు. ఇప్పటివరకు జీహెచ్ఎంసీలోని 150 వార్డులకు వేర్వేరుగా టెండర్లు పిలిచేవారని గుర్తుచేశారు. ఇప్పుడు తొమ్మిది జోన్‌ల వారీగా మాత్రమే టెండర్లు పిలవడంతో తెలంగాణ కాంట్రాక్టర్లకు నష్టం వాటిల్లుతోందని చెప్పారు ఎమ్మెల్సీ కవిత.

2లో

## గుమతి సుంకం తగ్గింపుతో ఆయిల్ పామ్ రైతులకు ఇబ్బందులు



హైదరాబాద్, మే 31 : దిగుమతి సుంకం తగ్గింపుతో పామాయిల్ రైతులకు ఇబ్బందులు ఎదురవుతాయని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. క్రూడ్ పామ్ ఆయిల్ దిగుమతులపై సుంకాన్ని తగ్గించాలనే కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని తప్పుబట్టారు. ఇప్పటికే దేశీయ ఆయిల్‌పామ్ రైతుల ప్రయోజనార్థం దిగుమతి సుంకాన్ని 27.5% నుంచి 40 శాతానికి పెంచాలంటూ రాష్ట్ర ప్రభుత్వం తరపున అభ్యర్థించినప్పటికీ, దీనికి విరుద్ధంగా కేంద్రం దిగుమతి సుంకాన్ని తగ్గించడం బాధాకరమన్నారు. ఈ నిర్ణయం వల్ల ఆయిల్ పామ్ రైతులకు గెలల ధర తగ్గడంతో పాటు దీర్ఘకాలికంగా దేశీయ ఆయిల్ పామ్ సాగును తీవ్రంగా ప్రభావితం చేస్తుందని పేర్కొన్నారు. క్రూడ్ పామ్ ఆయిల్‌పై దిగుమతి సుంకం తగ్గింపు నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు మంత్రి తుమ్మల శనివారం లేఖ రాశారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం



హైదరాబాద్, జూన్ 01: తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న రిటైర్డ్ ఐపీఎస్ అధికారి, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ) మాజీ ఓఎస్డీ ప్రభాకర్ రావు స్వదేశానికి తిరిగి వస్తున్నారు. జూన్ 5వ తేదీన ఈ కేసు వ్యవహారంలో

2లో

## కేసీఆర్ తెలంగాణను నిలబెడితే.. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం..



సిద్దిపేట, జూన్ 01: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పార్టీ అధినేత కేసీఆర్ తెలంగాణను నిలబెడితే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పండపెడుతున్నాడని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. ఆదివారం జగదేవ్‌పూర్ మండలం తీగుల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలుగు తల్లి విగ్రహాన్ని ఎమ్మెల్యే హరీష్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మార్పు తెస్తామని చెప్పి తెలంగాణ తల్లి నీ మార్చారన్నారు. కేసీఆర్ గుర్తులను మారుస్తామని కాంగ్రెస్ పార్టీ నేతలు చెబుతున్నారన్నారు. కేసీఆర్ చెప్పిన అభివృద్ధిని మారుస్తారా? అంటూ ప్రభుత్వ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. రేవంత్ ప్రభుత్వం వచ్చాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ హయాంలో కరెంట్ పోయేది కాదని కానీ ప్రస్తుతం కరెంట్ కోతలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. ఆగస్ట్ 15వ తేదీలోగా రైతు రుణ మాఫీ చేస్తానని యాదాద్రి దేవుడిపై సీఎం రేవంత్ రెడ్డి ఒట్టు వేశారని.. అలా ఒట్టు వేసి దేవుడునే మోసం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ ఇచ్చిన రెట్టింపు పింఛన్ ఇస్తామని చెప్పి.. అది కూడా ఇవ్వలేదన్నారు. గజ్వేల్ ప్రజలు రేవంత్ రెడ్డి మాటలు నమ్మలేదన్నారు. జన్మలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయమని ప్రజలు పేర్కొంటున్నారన్నారు రైతుల కోసం జిలుగు విత్తనాలు రూ. 11 వందలు ఉంటే వాటిని రూ. 22 వందలు చేశారని రేవంత్ సర్కార్‌పై నిప్పులు చెరిగారు.ఏదైనా అంటే తమ వద్ద డబ్బులు లేవని అంటారన్నారు. కానీ అందాల పోటీలు పెట్టీ.. వాటి కోసం రూ. 200 కోట్లు ఖర్చు పెట్టారని వివరించారు. అందాల పోటీలు పెట్టీ ఇంగ్లాండ్ అమ్మాయిని రేవంత్ దోస్తులు ఇబ్బంది పెట్టితే ఆమె పారిపోయిందని గుర్తు చేశారు. మహిళల పట్ల రేవంత్ రెడ్డి దోస్తులు అనుచితంగా ప్రవర్తించారని నిప్పులు చెరిగారు. జనానికి జిలుగు విత్తనాలు ఇవ్వలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆయన అభివర్ణించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కూడా కోరుకుంటున్నారన్నారు. రూ. 1,100 కోట్లు బోనస్ రేవంత్ రెడ్డి బాకీ ఉన్నాడని పేర్కొన్నారు.

## మమతా బెనర్జీపై అమిత్‌షా ఫైర్



కోల్‌కతా: ముస్లింల ఓటు బ్యాంకు కోసమే ఆపరేషన్ సిందూర్ వక్ఫ్ సవరణ చట్టాన్ని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యతిరేకిస్తున్నారని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు వ్యతిరేకంగా మాట్లాడటం ద్వారా ఈ దేశంలోని తల్లులు, సోదరీమణులను అగౌరవపరుస్తున్నారని తప్పుపట్టారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర మహిళలంతా ముఖ్యమంత్రికి, టీఎంసీకి గట్టి గుణపాఠం చెప్పాలన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ రాజకీయం చేస్తున్నాయని మమతాబెనర్జీ

# సంపాదకీయం

అమెరికా అధ్యక్ష ఎన్నికల అభ్యర్థిగా ఉన్న డోనాల్డ్ ట్రంప్ అక్టోబర్ 2024లో ఒక ఇంటర్వ్యూలో ఇలా చెప్పారు : 'ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆహ్లాదకరమైన వ్యక్తి, మంచి స్నేహపాత్రుడు' అని మెచ్చుకున్నారు. ఫిబ్రవరి 2025లో వైట్ హౌజ్‌లో అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో సమావేశమైన మోదీ ఇలా చెప్పారు : 'సంపద్వంతమైన భారత్ నిర్మాణానికి మా దార్శనికత 'మేక్ ఇండియా గ్రేట్ ఎగైన్' (మిగా). అమెరికా, ఇండియా కలిసికట్టుగా ముందుకు సాగితే అంటే మగా ప్లస్ మిగా మెగా అవుతుంది. సంపద్వృద్ధిలో మా రెండు దేశాలు గొప్ప భాగస్వాములు'. ఇండియా ప్రధానమంత్రి, అమెరికా అధ్యక్షుడు ఇరువురూ వినయంలేని మొండి పాఠశాల బాలల్లా అందరినీ ఆకట్టుకున్నారు. మరి ఇప్పుడు మోదీ, ట్రంప్‌ల మధ్య వర్ధిల్లిన ఆ దోస్తీ ఏమయింది? స్నేహోల్లాసం సెలవు తీసుకుందా? సరసత సమసి పోయిందా? మే 7, 2025 నుంచి మోదీ, ట్రంప్ పరస్పరం మాట్లాడుకోవడం లేదని నాకు విశ్వసనీయంగా తెలిసింది. మనకు తెలిసిందల్లా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్, విదేశాంగ శాఖ కార్యదర్శి మార్కో రూబియో మే 9 రాత్రి మోదీతో ఫోన్‌లో మంతనాలు జరిపారని, యుద్ధాన్ని తక్షణమే నిలిపివేయాలని ఇరువురూ ప్రధానమంత్రిని కోరారు. ట్రంప్ తన సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్‌లో ఈ సంభాషణల గురించి పరోక్షంగా సూచించారు. 'అమెరికా మధ్యవర్తిత్వంలో రాత్రంతా జరిగిన చర్చల తరువాత, భారత్, పాకిస్థాన్‌లు తక్షణమే కాల్పుల విరమణను సంపూర్ణంగా పాటించేందుకు అంగీకరించాయని ప్రకటించడానికి చాలా సంతోషిస్తున్నాను'. మే 10 సాయంత్రం 5.25 గంటలకు వెలువడిన ట్రంప్ ప్రకటన భారతీయులను వాస్తవ పరిస్థితులకు మొరటుగా జాగరూకం చేసింది. ట్రంప్ దబాయించలేదు మే 10 సాయంత్రం 3.35 గంటలకు కాల్పుల విరమణకు ఉభయ దేశాలు అంగీకరించాయి. అది ఆ సాయంత్రం 5.00 గంటల నుంచి అమలులోకి వచ్చంది. మందహాసం చేయలేని మన విదేశాంగ శాఖ కార్యదర్శి అదే సాయంత్రం 6 గంటలకు ఈ వాస్తవాలను ధ్రువీకరించారు. (తీవ్ర బెదిరింపులతో కానప్పటికీ) తమ మధ్యవర్తిత్వం కారణంగా కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని అమెరికా ఎలా చెప్పుకుంటుంది, ఎందుకు చెప్పుకుంటుంది అన్న విషయాన్ని నిశితంగా శోధించడం చాలా ముఖ్యమని నేను భావిస్తున్నాను. సహేతుకమైన కారణాలు అనేకమున్నాయి. నాలుగు రోజుల యుద్ధం జరిగిన తీరుతెన్నులు నిశితంగా చూడండి. మే 7న అల్గోరిథమ్ ఆధారిత యుద్ధాల యుగంలోకి భారత్ ప్రవేశించింది. ఒక్క సైనికుడూ భూసరిహద్దును కానీ, నియంత్రణరేఖను కానీ దాటలేదు. ఏ విమానమూ శత్రు వాయుతలంలోకి ప్రవేశించలేదు. ప్రధానాయుధాలు మిస్సైళ్లు, సాయుధ డ్రోన్‌లు తొట్ట తొలుత యుద్ధంలోకి ప్రవేశించిన భారత్‌కు సహజంగానే అనుకూలతలు ఉన్నాయి. మే 7%-%9 తేదీల మధ్య పాకిస్థాన్‌కు భారీనష్టాన్ని కలిగించింది. ఆ విజయోత్సవ వేళ యుద్ధాన్ని ఆపేందుకు ట్రంప్ జోక్యం చేసుకున్నారు. 'ఆహ్లాద కరమైన స్నేహపాత్రుడు'తో మిత్రత్వాన్ని ఆయన పక్కన పెట్టేశారు. యుద్ధానికి తక్షణమే స్వస్తి చెప్పాలని గట్టిగానే బెదిరించారు ఇండియా నిరసనలను కొట్టివేశారు. సౌదీ అరేబియా, ఖతార్ పర్యటనల్లో కూడా తన మధ్యవర్తిత్వం, యుద్ధాన్ని నిలిపివేయకపోతే ఇంకెంత మాత్రం వాణిజ్యం చేయబోమని హెచ్చరించడం వల్లే కాల్పుల విరమణ ఒప్పందం సాధ్యమయిందని ఆయన పదే పదే ప్రకటించారు. ట్రంప్ ఏమి చెప్పుతున్నప్పటికీ క్రమేపీ నెమ్మదిగా సత్యం స్పష్టమవుతూ వస్తోంది. భారత్, పాకిస్థాన్‌ల మధ్య నాలుగు రోజుల సాయుధ సంఘర్షణల్లో ట్రంప్ జోక్యం వెనుక ఆయన కుటుంబ వాణిజ్య ప్రయోజనాలే ప్రధాన ప్రేరణగా ఉన్నాయన్నదే ఆ సత్యం. ట్రంప్ కుటుంబ క్రిప్టో కరెన్సీ కంపెనీ 'వరల్డ్ లిబర్టీ ఫైనాన్సియల్' (డబ్ల్యుఎల్ఎఫ్) పాకిస్థాన్‌తో సంప్రతింపులు జరిపింది. పహల్గాం ఉగ్ర ఘాతుకం చోటుచేసుకుని నాలుగు రోజులు కూడా గడవక ముందే ఏప్రిల్ 26న డబ్ల్యుఎల్ఎఫ్ ప్రతినిధులు పాక్ ప్రధానమంత్రి, సైనిక దళాల ప్రధానాధికారితో చర్చలు జరిపి పాకిస్థాన్ క్రిప్టో కౌన్సిల్‌తో ఒక ఒప్పందం కుదుర్చుకున్నారు. మే మొదటివారంలో సాయుధ సంఘర్షణలు ప్రారంభమై తీవ్రమవడంతో ఈ వివాదంలో జోక్యం చేసుకోకూడదన్న తన తొలి వైఖరిని ట్రంప్ విడనాడారు. మే 7 తరువాత ఉధృతంగా ప్రారంభమైన మధ్యవర్తిత్వ కార్యకలాపాలు ట్రంప్ చెప్పినట్లు ఆయన నిర్ణయాత్మక ప్రమేయంతో ముగిసాయి. డోనాల్డ్ ట్రంప్, నరేంద్ర మోదీ మధ్య దోస్తీ ఉన్నప్పటికీ అమెరికా ప్రభుత్వం భారతీయ అక్రమ వలసకారులను చేతులకు బేడీలు వేసి, కాళ్లకు గొలుసులు కట్టి స్వదేశానికి తిరిగి పంపించివేసింది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

విచారణకు హాజరవుతానని దర్యాప్తు బృందానికి ప్రభాకర్ రావు సమాచారం ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో పూర్తిగా సహకరిస్తానంటూ సుప్రీంకోర్టుకు ప్రభాకర్ రావు అండర్ టేకింగ్ లెటర్ రాసిచ్చినట్లు సమాచారం. వన్ టైం ఎంట్రీ పాస్ పోర్ట్ అందిన వెంటనే ఇండియాకు ప్రభాకర్ రావు బయలుదేరినట్లు తెలుస్తోంది.సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రభాకర్ రావు అమెరికా నుండి భారత్‌కు తిరిగి వస్తున్నారు. పాస్ పోర్ట్ అందిన మూడు రోజుల్లో ఇండియాకు రావాలని ఇప్పటికే ప్రభాకర్ రావును సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. గత 14 నెలలుగా ప్రభాకర్ రావు అమెరికాలోనే తల దాచుకుంటున్న విషయం విదితమే. మరోవైపు ఈ కేసులో ప్రభాకర్ రావు కీలక నిందితుడు కావడంతో.. అతడిని విచారిస్తే ఈ కేసు ఒక కొలిక్కి వచ్చే అవకాశముందని దర్యాప్తు బృందం భావిస్తుంది. ఆ క్రమంలో ప్రభాకర్ రావును విచారించేందుకు దర్యాప్తు బృందం సిద్ధమవుతోంది.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష పార్టీలకు చెందిన కీలక నేతలు, స్వపక్షంలోని అసంతృప్తి నేతల ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుర్తించింది. దీనిపై ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సెట్) విచారణకు ఆదేశించింది. ఈ విషయాన్ని ముందుగానే పసిగట్టిన రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావు అమెరికా వెళ్లిపోయినట్లు గుర్తించింది. ఇక ఈ కేసుతో ప్రమేయమున్న వారిందరిని ఇప్పటికే సిట్ అధికారులు అరెస్ట్ చేసి సమగ్ర విచారణ చేపట్టారు.అందులో భాగంగా పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసులో కీలక నిందితుడిగా ప్రభాకర్ రావును సెట్ అధికారులు గుర్తించారు. అతడిని స్వదేశానికీ తీసుకు వచ్చే ప్రయత్నాలు చేశారు. ఆ క్రమంలో అతడు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనను రేవంత్ రెడ్డి ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుందని ఆరోపించారు. అంతేకాదు.. ముందస్తుగా అరెస్ట్ చేయకుండా ఉండేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని తన పిటిషన్‌లో సుప్రీంకోర్టును ఆయన కోరారు. దీంతో ఆయన పిటిషన్‌ను సుప్రీంకోర్టు జడ్జిలు జస్టిస్ బీవీ నాగరత్నమ్మ, జస్టిస్ సతీష్‌చంద్ర శర్మలు విచారించారు. విచారణకు వచ్చే వరకు ప్రభాకర్ రావుపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దని కోర్టు స్పష్టం చేసింది. స్వదేశానికి తిరిగి వచ్చేందుకు ఆయనకు పాస్ పోర్ట్ అందచేయాలంది. ఈ పాస్ పోర్టు అందిన మూడు రోజుల లోపు భారత్‌కు తిరిగి వచ్చి.. దర్యాప్తు అధికారి ముందు విచారణకు హాజరు కావాలని ప్రభాకర్ రావుకు స్పష్టం చేసింది. ఈ విచారణకు సహకరించాలని పిటిషనర్ ప్రభాకర్ రావుకు సూచించింది. దీంతో ప్రభాకర్ రావు స్వదేశానికి బయలు దేరుతున్నారు. జూన్ 5వ తేదీన ఆయన ఈ కేసు విచారణకు హాజరవుతున్నారు.

## మమతా బెనర్జీపై అమిత్‌షా ఫైర్

ఇటీవల ఆరోపించారు. కోల్‌కతాలోని నేతాజీ ఇండోర్ స్టేడియంలో బీజేపీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి అమిత్‌షా ఆదివారం నాడు మాట్లాడుతూ, రాష్ట్రంలో రాబోయే ఎన్నికలు బెంగాల్ భవిష్యత్తును మాత్రమే కాకుండా జాతి భద్రతను నిర్ణయించే ఎన్నికలని అన్నారు. బంగ్లాదేశీయుల కోసం దేశ సరిహద్దులను మమతా బెనర్జీ తెరిచిపెట్టారని ఆరోపించారు. చొరబాటుదారులను రాష్ట్రంలోకి అనుమతిస్తున్నారని, వారిని అడ్డుకోవడం ఆమె వల్ల కాదని, ఒక్క బీజేపీ ప్రభుత్వం మాత్రమే ఆపని చేయగలదని చెప్పారు. సరిహద్దుల్లో బీఎస్ఎఫ్ ఆపరేషన్, కంచె కోసం భూములు కేటాయించమని అడిగినా ఆమె కేటాయించలేదని మండిపడ్డారు. అందువల్లే చొరబాట్లు కొనసాగుతున్నాయని ఆరోపించారు. 'అధికారం కోసం, ఓటు బ్యాంకు పెంచుకునేందుకు ఇవన్నీ చేస్తున్నారు. మీ తర్వాత మీ మేనల్లుడు సీఎం కావచ్చు. కానీ ఇదెంతమాత్రం కొనసాగనీయరాదు' అని అమిత్‌షా అన్నారు.బెంగాల్‌లో ఏళ్ల తరబడి కమ్యూనిస్ట్ పాలన నడిచిందని, ఆ తర్వాత 'మా, మాటీ, మానుష్' నినాదంతో మమతాబెనర్జీ అధికారంలోకి వచ్చారన్నారు. అయితే ఆమె నాయకత్వంలో బంగ్లా చొరబాట్లు, మహిళలపై నేరాలు, నేరపూరిత ఘటనలు, బాంబు పేలుళ్ల ఘటనలు పెరిగాయని అమిత్‌షా ఆరోపించారు. మమతా బెనర్జీ పగ్గాలు చేపట్టాక వందలాది మంది బీజేపీ కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారని, దీదీని సాగనంపే సమయం వచ్చిందని అన్నారు. పశ్చిమ బెంగాల్ 2026 ఎన్నికల్లో ప్రభుత్వాన్ని బీజేపీ ఏర్పాటు చేస్తుందని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు.

## స్నేహితురాలి కుటుంబానికి చేయూత



**నాగారం, నమస్తే హైదరాబాద్: (జూన్ 1)** మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన వేర్పుల రజిత భర్త వేర్పుల సారయ్య ఇటివల అనారోగ్యంతో మృతి చెందడంతో పసునూర్ జడ్పీహెచ్ఎస్ 2001%-%2002 టెన్త్ బ్యాచ్‌కు చెందిన రజిత స్నేహితులు ఆదివారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామార్శించి 40 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. స్నేహమంటే కేవలం స్కూళ్లు, కాలేజీలు దాటే వరకే కాదు మనం ఈ లోకాన్ని విడిచి వెళ్లిన తర్వాత కూడా తోడు ఉంటుందని చాటి చెప్పారు. ఈ సృష్టిలో ప్రతి బంధాన్ని ఆ దేవుడే నిర్ణయిస్తాడు. అయితే ఒక స్నేహితులను మాత్రం మనమే ఎంచుకుంటాం కేవలం సంతోషంలోనే కాదు, కష్టాల్లోనూ తోడుండే వాడే స్నేహితుడు. ఏ బంధం లోనైనా స్వార్థం ఉండొచ్చు కానీ స్నేహంలో మాత్రం ఎలాంటి స్వార్థాలు ఉండవని స్నేహమంటే ఇదేరా అని నిరూపించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు గాజుల అశోక్, అంజి, రవి, నరేష్, సోమలింగం, సతీష్, అంజయ్య, మాధవి, ఇందిరా, శశికళ, తదితరులు పాల్గొన్నారు.

## నల్లగండ్లలో ఘనంగా శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం





**శేరిలింగంపల్లి, నమస్తే హైదరాబాద్ :** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల గ్రామంలో కొలువైన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో ఆదివారం స్వామి కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, ఆలయ ధర్మకర్త పూజిత జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఒగ్గు డోలు, పోతురాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తులు స్వామి వారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకలో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, దానం నాగేందర్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కార్పొరేటర్లు, పలువురు నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు - బైరు రమాదేవి రాములు గౌడ్



**పోచారం జూన్ 1 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం, పోచారం మున్సిపాలిటీ పరిధిలోని చౌదరిగుడా మాజీ సర్పంచ్ బైరు రమాదేవి రాములు గౌడ్ ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అని అన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన అబ్బవాతిని నరసింహ

**పోచారం జూన్ 1 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం, పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నారపల్లి మాజీ కౌన్సిలర్ అబ్బావతిని నరసింహ ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అని అన్నారు.



# బరువెక్కిన గుండెతో అంతక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

## తన ప్రాణ స్నేహితుడు దేశినేని హనుమంతరావు భౌతిక కాయానికి పూలామాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**కాజీపేట జూన్ 1 (నమస్తే హైదరాబాద్ ):** సీనియర్ నాయకులు దేశినేని హనుమంతరావు భౌతిక కాయానికి వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య - డాక్టర్ నజీర్, స్టేషన్ ఘనాపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తన ప్రాణ స్నేహితుడి అంతిమయాత్రలో పాల్గొని పాడె మోశారు. బరువెక్కిన హృదయంతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి హనుమంతరావు చివరి వీడ్కోలు పలికారు. తనకు అత్యంత సన్నిహితుడైన హనుమంతరావు నీ కోల్పోవడం బాధాకరమని అన్నారు. నిత్యం నా శ్రేయస్సు కోసం ఆలోచించే సన్నిహితుని మరణం నాకు వ్యక్తిగతంగా తీరనిలోటని అన్నారు. అనంతరం హనుమంతరావు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే తెలియజేశారు.హనుమంతరావు అంతిమయాత్రలో పాల్గొన్న ఎంపీ భావోద్వేగానికి లోనయ్యారు. అత్యంత ఆప్తులైన హనుమంతరావు మరణం తమ కుటుంబానికి తీరానికి లోటన్నారు. హనుమంతరావు అంతిమయాత్రలో ఎంపీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఘట్కేసర్ మున్సిపల్ ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు - కొమ్ము గోని రమాదేవి మహిపాల్ గౌడ్



**ఘట్కేసర్ జూన్ 1 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని మాజీ కౌన్సిలర్ కొమ్మగొని రమాదేవి మహిపాల్ గౌడ్ ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అని అన్నారు.

# తెలంగాణ ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు - కోరుబోతు నాగరాజు

**ఘట్కేసర్ జూన్ 1 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కోరిబోతు నాగరాజు ముదిరాజ్ ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.
వారు మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అని అన్నారు.



# శరీర అవయవ దానం పై ప్రజల్లో మరింత అవగాహన పెరగాలి : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** అవయవ దానానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.ఆదివారం మదినగూడ లో గల మై హోమ్ జ్యూవెల్ అపార్ట్మెంట్ క్లబ్ హౌస్ లో అఖిల భారత శరీర అవయవ దాతల సంఘం తెలంగాణ శరీర అవయవ దాతల సంఘం ఆధ్వర్యంలో 30 మంది గాంధీ మెడికల్ కాలేజీకి తమ టోటల్ బాడీస్ ని డొనేట్ చేసిన సందర్భంగా వారిని అభినందిస్తూ వారికి ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిలుగా హాజరై కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ విశిష్ట అతిథిగా డాక్టర్ గూడూరు సీతామాలక్ష్మి , ఆత్మీయ అతిథులుగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డా. కాట్రగడ్డ భారతి , గురు ప్రకాష్ లు , అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రశాంత్ , సంఘ ఉపాధ్యక్షురాలు,చాపరాల ఇందిర , సహాయ కార్యదర్శులు రజని శ్రీనివాస్ లతో కలిసి అభినందన పత్రాలు డోనర్ కార్డు లు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ మరణం తర్వాత జీవించండి అన్న నినాదం సామాజిక సేవా జీవితంలో ఎన్నడూ వినలేదు. వట్టి స్లోగన్ ఉ




ంటే సరిపోదు ఆ ఆశయాన్ని ఆచరణలో పెట్టడానికి ఒక సంస్థ కావాలి అందుకోసం సీతామహాలక్ష్మి వ్యవస్థాపక అధ్యక్షురాలుగా అఖిల భారత శరీర అవయవ దాతల సంఘం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అని, ఒకే సారి 30 మంది దాతలు దేహ దానానికి ముందుకు రావడం చాలా గొప్ప విషయమని అన్నారు.అవగాహన పెంచుకుని వీటిని ప్రోత్సహించాలని మరొకరికి పునర్జన్మ నూతన జీవిత అవకాశాలు మెరుగు పరిచే విధంగా ,మానవతా స్ఫూర్తితో మనుషులంతా ముందుకు రావాలని అన్నారు.అవయవ దాతల గురించి అసెంబ్లీలో చర్చ జరిగి బిల్ పాస్ చేయడం జరిగింది జీవో రాలేదని ఆ జీవో రావడానికి తన వంతు సహాయం తప్పక చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, ప్రసాద్ ,మల్లేష్ గుప్తా, నరేందర్ బల్లా తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శనలు



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** మాదాపూర్ శిల్పారామం ఆదివారం కళాకారులు చూడముచ్చటైన భరతనాట్య,కూచిపూడి నృత్య ప్రదర్శనలు ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.కాలిఫోర్నియా నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి కుమారి తాస్య ముద్దన తన ప్రదర్శనలో పుష్పాంజలి, గణేష్ వందన, రామ కౌత్వం, దేవర్ణమా, తిల్లాన అంశాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు.

# అంగరంగ వైభవంగా గంగదేవమ్మ పండుగ ఉత్సవాలు



**నాగారం, నమస్తే హైదరాబాద్ :(జూన్ 01)** యాదవుల ఆరాధ్యదైవమైన గంగదేవమ్మ పండుగ ఉత్సవాలు భక్తులు ఆదివారం మండల పరిధిలోని డి కొత్తపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా యాదవ సోదరులు గంగదేవమ్మ అమ్మవారిని డప్పుచప్పుల్లతో గ్రామంలోని పురవీధుల గుండగా ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారికి బోనాలు, నైవేద్యం, టెంకాయలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. పిల్లలు పెద్దలు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు ఈ కార్యక్రమంలో యాదవ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం

**ఘట్కేసర్ జూన్ 1 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘట్కేసర్ పోలీస్ స్టేషన్లో వ్యక్తి అదృశ్యం కేసు నమోదు జరిగింది, వివరాల్లోకెళ్తే మహారాష్ట్ర నుండి బతుకుతెరువు కోసం ఘట్కేసర్ కి వచ్చి సాయిబాబా బండిలో ఊరూరు తిరుగుతూ బిక్షకన చేసుకుంటూ నివసిస్తున్న శివాజీ చౌరావ్ షిండే (40), భార్య శివాజీ అనిత షిండే, 28 మే 2025 నాడు రాత్రి సమయం సుమారు పది గంటలకు ఇంటిముందు పడుకుంటాను అని చెప్పి వెళ్లిన తన భర్త ఇంటికి రాకపోవడంతో పోలీసుల వద్దకు 1 జూన్ రోజు పోలీస్ స్టేషన్ లో భర్త మిస్సింగ్ కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. పోలీసుల కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.



# మరపురాని స్మృతులెన్నో..

రగిలిన గుండెల్లో రక్తం ఎగజిమ్మిన వెచ్చటి సూర్యోదయం. దొరల గడీల మధ్య అణచబడ్డ మట్టి ఆత్మఘోష. తెలంగాణ రైతాంగ పోరాటాల మధ్య చైతనవ్యవంతమైన సిరిసిల్ల పల్లెలు తెలంగాణ సాధన కోసం గొంతెత్తి పిడికిలి బిగించాయి. రాజన్న సిరిసిల్ల జనం తెలంగాణ మహోద్యమంలో తనదైన పాత్రను పోషించింది. సకల జనుల సమ్మె, ధూంధాంలతో సాధించుకున్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర స్మృతులతో 11 ఏళ్లు పూర్తి చేసుకోవడమే కాకుండా రాజన్న సిరిసిల్ల జిల్లాగా పాలన సౌకర్యం చేరువకాగా, కొత్త మండలాలు, కొత్త గ్రామ పంచాయతీలతో అభివృద్ధి పథంలో ముందడుగు వేసింది.

# హనుమండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగావైద్య శిబిరం

నమస్తే హైదరాబాద్ : గామీణ పేదలకు అభివృద్ధి సంక్షేమం తో పాటు పేదల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సీజనల్ వ్యాధులను, కరోనా మహమ్మరిని అంతమొందించేందుకే ముందస్తు ఉచిత వైద్య శిబిరాలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

గ్రామీణ పేదలకు ఉచితంగా అందించేందుకు హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్టు అండగా ఉంటుందని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ట్రస్ట్ చైర్మన్, హనుమండ్ల ఝాన్సీ రెడ్డిలు అన్నారు. ఆదివారం పాలకుర్తి నియోజకవర్గం లోని మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హనుమండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హనుమకొండలోని అజర సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా పాలకుర్తి నియోజకవర్గం ప్రజల సేవలో హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ పనిచేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంత పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని దృఢ సంకల్పంతో తోరూరులో ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆసుపత్రిని నిర్మించామని అన్నారు. పేదల ఆరోగ్యమే లక్ష్యంగా చారిటబుల్ ట్రస్ట్ కృషి చేస్తుందని వివరించారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యల్లో భాగంగా సీజనల్ వ్యాధుల నివారణకు, కరోనా మహమ్మరిని కట్టడి చేసేందుకు, దీర్ఘకాలిక వ్యాధులను అంతమొందించేందుకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు అండగా నిలిచేందుకు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మేఘ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమంలో అగ్రభాగాన నిలిచేందుకు కృషి చేయడంతో పాటు పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే దృఢ సంకల్పంతో వైద్యులు, అజర ఆసుపత్రి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. వైద్య శిబిరంలో బిపి, షుగర్ లతోపాటు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించడంలో ఉచిత మెగా వైద్య శిబిరం దోహదపడిందని తెలిపారు. ఆరోగ్యవంతమైన నియోజకవర్గంగా పాలకుర్తిని తీర్చి దిద్దుతామని ప్రజలకు భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలోని ప్రజలు వైద్యుల సూచనలను పాటించి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేసేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. తొర్రూరు పట్టణంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణంతోపాటు పాలకుర్తిలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ద్వారా మంజూరు చేయించుకున్నామని తెలిపారు. ఉచిత మెగా వైద్య శిబిరానికి సహాయ సహకారాలు అందించిన అజారా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యంతో పాటు వైద్యులను అభినందించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ బి శివ సుబ్రహ్మణ్యం, డాక్టర్ బి సత్య కిరణ్, డాక్టర్ సమర్థ రెడ్డి, డాక్టర్ వీరయ్య, డాక్టర్ నీరజ, డాక్టర్ మమత, డాక్టర్ యాదగిరి రెడ్డిలతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.








# మృతుడి కుటుంబానికి ఆసరాగా నిలిచిన యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు బిర్రు రాజు




నమస్తే హైదరాబాద్ : వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని నల్లబెల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు బిర్రు సమ్మయ్య ఇటీవల మరణించగా నేడు వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసే ఆర్థిక సాయం కింద 50 కిలోల బియ్యం అందజేసిన వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బిర్రు రాజు, ఈ సందర్భంగా బిర్రు రాజు మాట్లాడుతూ బాదుతుని కుటుంబానికి ప్రభుత్వం తరఫున ఎమ్మెల్యే సహకారంతో అన్ని విధాల తోడుంటానని హామీ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటికాయల దిలీప్ అదేవిధంగా నల్లబెల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ కమిటీ బిర్రు చంద్రయ్య బిర్రు యాకయ్య సంపత్ రెడ్డి మరుపట్ల ప్రశాంత్ చిన్నబోయిన వెంకన్న మంద నిరంజన్ సదానందం దొడ్డల వీరస్వామి యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తోటకూర కట్ట రూ. 80.. డాక్టరమ్మ చేతి వాటం చూశారా?




చెన్నై, జూన్ 1: పవిత్రమైన వైద్య వృత్తిలో ఉండి ఓ లేడీ డాక్టర్ అడ్డగోలుగా అవినీతికి పాల్పడింది. కేవలం రూ. 25 ఆకు కూర కట్టను రూ. 80 చొప్పున కొన్నట్లు రికార్డుల్లో పేర్కొంది. అనుమానం వచ్చిన అధికారులు ఆరా తీయగా అసలు బండారం బయటపడింది. ఇలా ఏకంగా 30 ఏళ్లకుపైగానే గుట్టుచప్పుడు కాకుండా సొమ్ము పోగుచేసింది. అయితే ఆమె అవినీతి భాగోతం పదవీ విరమణ రోజు బట్టబయలవడం విశేషం. అంతే రంగంలోకి దిగిన సర్కార్ సదరు ప్రభుత్వ వైద్యురాలిని రిటైర్‌మెంట్ రోజే సస్పెండ్ చేసింది. రోగులకు అందించే ఆకు కూరల నుంచి విలువైన వైద్యం వరకు దొరికిన కాడికి నొక్కి పేదల జీవితాలతో ఆటలాడిన సదరు ప్రభుత్వ వైద్యురాలు అప్రతిష్టపాలైంది. ఈ సంఘటన తమిళనాడులోని తెన్కాశి జిల్లా ప్రభుత్వాస్పత్రిలో వెలుగు చూసింది. వివరాల్లోకెళ్తే.. తమిళనాడులోని తెన్కాశి జిల్లా ప్రభుత్వాస్పత్రిలో డాక్టర్ శ్రీపద్మావతి విధులు నిర్వహణ కాలంలో అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. కొన్ని నెలల క్రితమే ఆమె తెన్కాశి ఆసుపత్రి నుంచి తూత్తుకుడి ప్రభుత్వాసుపత్రికి పరిపాలనాధికారిగా బదిలీపై వచ్చారు. అయితే జిల్లా ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్నప్పుడు రోగులకు ఆహారం అందించేందుకు అవసరమైన సరుకులకు అధిక ధరలు వేసింది. ఆకుకూరల కొనుగోలులో అవినీతికి పాల్పడినట్లు ఫిర్యాదులు అధికారులకు అందాయి. దీనిపై ఆరోగ్యశాఖ అధికారులు విచారణ చేపట్టగా శ్రీపద్మావతి అవినీతి బండారం వెలుగులోకి వచ్చాయి. రూ. 25 విలువ చేసే ఒక్కో ఆకుకూర కట్టను రూ. 80 చొప్పున కొనుగోలు చేసినట్లు రికార్డుల్లో చూపించినట్లు విచారణలో తేలింది. మే 31న ఆమె పదవీ విరమణ చేయాల్సి ఉండగా గతంలో పనిచేసిన తెన్కాశి జిల్లా ప్రభుత్వాస్పత్రి నుంచి ఎలాంటి ఆరోపణలు లేనట్లు ధ్రువీకరించే నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ సమర్పించాలని తూత్తుకుడి ఆసుపత్రి వైద్యాధికారులు ఆమెను కోరారు. అయితే డాక్టర్ శ్రీపద్మావతి మాత్రం అధికారులకు నకిలీ ధ్రువపత్రాన్ని అందజేసింది. ఆ సర్టిఫికెట్‌పై అనుమానం వచ్చిన తూత్తుకుడి వైద్యాధికారులు, తెన్కాశి ఆసుపత్రిలో క్షుణ్ణంగా విచారణ జరిపారు. దీంతో తూత్తుకుడి అధికారులు అనుమానంతో తెన్కాశి ఆస్పత్రిలో విచారణ జరపగా అది నిజంగానే నకిలీదని తేలింది. వెంటనే ఆమెపై చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖకు సిఫార్సు చేశారు. ఆరోగ్య శాఖ శ్రీపద్మావతిని సస్పెండ్ చేస్తూ శనివారం (మే 31) ఆదేశాలు జారీచేసింది. సరిగ్గా పదవీ విరమణ రోజే ఇలా సస్పెన్షన్‌కు గురికావడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను వైభవంగా నిర్వహించాలి

రాష్ట్ర అవతరణ వేడుకలను పెద్దపల్లి జిల్లాలో వైభవంగా నిర్వహించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత కలెక్టరేట్ ప్రాంగణంలో రాష్ట్ర అవతరణ వేడుకల ఏర్పాట్లను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ సోమవారం కలెక్టరేట్‌లో జరిగే వేడుకలను ఘనంగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. రాష్ట్ర మహిళ కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద ముఖ్య అతి?థిగా హాజరు అవుతారని కలెక్టర్ తెలిపారు. ఉదయం 9.45గంటలకు కలెక్టరేట్‌కు చేరుకుంటారని, ఉదయం 9 .50గంటలకు గౌరవ వందనం, అనంతరం అమరవీరులకు నివాళి అర్పిస్తారన్నారు.

# పేదింటి బిడ్డలకు పెద్ద చదువులు..

జవహర్ నవోదయ విద్యాలయ సమితి 2026-27 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. దేశ వ్యాప్తంగా ఉన్న దాదాపు 654 నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతిలో సీట్ల భర్తీకి ఈ నోటిఫికేషన్ జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో 15, తెలంగాణ 9 నవోదయ విద్యాలయాలు ఉన్నాయి. వీటిల్లో ప్రవేశాలకు మొత్తం రెండు విడతల్లో ఎంపిక పరీక్ష నిర్వహించనున్నట్టు అధికారులు వెల్లడించారు. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ జూన్ 15, 2025 నుంచి అందుబాటులోకి రానుంది. జూన్ 15 నుంచి జులై 29వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. 2025-26 విద్యా సంవత్సరానికి 5వ తరగతి చదువుతున్న గ్రామీణ నేపథ్యమున్న విద్యార్థులు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే విద్యార్థులు తప్పనిసరిగా మే 1, 2014 నుంచి ఏప్రిల్ 30, 2016 మధ్య జన్మించి ఉండాలి. ఈ పరీక్ష రెండు దశల్లో జరుగుతుంది. తొలి దశ తెలుగు రాష్ట్రాలు సహా పలు రాష్ట్రాల్లో 2025 డిసెంబర్ 13 (శనివారం)న ఉదయం 11.30 గంటలకు జరుగుతుంది. జమ్మూ కశ్మీర్ సహా పలు పర్వత ప్రాంత రాష్ట్రాల్లో 2026 ఏప్రిల్ 11న రెండో దశ పరీక్ష జరుగుతుంది. ఈ మేరకు నవోదయ విద్యాలయ సంస్థ ప్రవేశ పరీక్ష వివరాలను నోటిఫికేషన్‌లో పేర్కొంది. వీటి ఫలితాలు వచ్చే ఏడాది జూన్‌లో విడుదల కానున్నాయి.




# ఎస్సీ వర్గీకరణ అమలుతో మాదిగలకు, మాదిగ ఉపకులాలకు న్యాయం

ఎస్సీ వర్గీకరణ అమలుతో రాష్ట్రంలో మాదిగలు, మాదిగ ఉపకులాలకు న్యాయం జరుగుతుంద ని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలైన తర్వాత ఆదివారం తొలిసారిగా జిల్లాకేంద్రానికి వచ్చిన సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య ఆధ్వర్యంలో మంత్రి దామోదర్ రాజనర్సింహను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. టీపీసీపీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలో మాదిగలు, మాదిగ ఉపకులాలకు ఎంతగానో న్యాయం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పెద్ద ఎత్తున సంక్షేమం, అభివృద్ధి పథకాలు అమలవుతున్నాయన్నారు. అనంతరం మాజీ మంత్రి కుందూరు జానారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్, మాదిగ జేఏసీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, ఎమ్మార్పీఎస్, ఎమ్మార్పీఎస్ ఉపకులాలు, మాదిగ జేఏసీ నాయకులు పెరిక ఉమామహేశ్వర్, కత్తుల జగన్, కత్తుల తులసీదాస్, దుబ్బ రూప అశోక్ సుందర్, తలకొప్పుల గిరి, షణ్ముక, భాషపాక హరికృష్ణ, నవీన్, హరిప్రసాద్, కొప్పు అశోక్, నరేందర్, ఇరిగి ప్రసాద్, అశ్విని, అంజమ్మ, వోలేపల్లి రుద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన బిఎస్ఎన్ఎల్ జిఎం కిశోర్



నమస్తే హైదరాబాద్ : నగరములోని మాగుంట కార్యాలయం లో పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి బి ఎస్ ఎన్ ఎల్ జి ఎం కిషోర్ , అల్లూరి శ్రీనివాసరావు , రాంబాబు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలనుతెలియజేశారు..

## రమాదేవి పార్థివ దేహానికి నివాళులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



నమస్తే హైదరాబాద్ : ,మండలం లోని చేవూరు గ్రామానికి రిటైర్డ్ విఆర్ఓ నూతలపాటి వెంకటేశ్వర్లు భార్య రమాదేవి మరణించారు. ఏం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు రమాదేవి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పార్టీ నాయకులు పొట్టేళ్ల మురళి, కావలి ఏసుదాసు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కిషోరి కాసం సమ్మర్ క్యాంప్

నమస్తే హైదరాబాద్ : పొకూరీ మాల్యాద్రి, సీడీపీఓ శర్మిష్ట సూచనల మేరకు సూపర్వైజర్ సునీత ఆధ్వర్యంలో మండలంలోని బొంతవారి పాలెం గ్రామంలో కిశోరి వికాసం సమ్మర్ క్యాంప్ లో భాగంగా ఈ రోజు 9 విడత సెషన్ లో భాగంగా 11 నుంచి 18 సంవత్సరాలబాల బా లికలకు ఆర్థిక నిర్వహణ గురించి డబ్బు అనేది ఒక సాధనం లక్ష్యంకాదు దానిని తెలివిగా ఉపయోగించిఈ రోజు కొంచెం ఆదా చేయడం వల్ల రేపు చాలా సహాయ పడుతుంది దుర్వినయోగం చేయకుండా జాగ్రత్త వహించడం మంచిది ఖర్చు చేసే ముందు ఆలో చించడం మంచిది ఒక చిన్న ప్రణాళిక పెద్దతేడానుకలిగిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు పిగ్గీ బ్యాంక్ , పొదుపు కూజా ను ప్రా రంభించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఎం ఎస్ కె సుమలత, అంగన్వాడి కార్యకర్తలు వెంకటేశ్వరమ్మా, ఆయా శ్రావణి ,గ్రామస్థులు పాల్గొన్నారు.



## సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ







నమస్తే హైదరాబాద్ : న్యూ ఢిల్లీ సీఎంభవన్ పద్మశ్రీ పురస్కారం పొందిన సందర్భంగా మంద కృష్ణ మాదిగ కి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అధికార నివాసంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుని గౌరపూర్వకంగా గౌరవపూర్వకంగా శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పొందిన సందర్భంగా మందకృష్ణ మాదిగ కి చంద్రబాబు నాయుడు అభినందనలను తెలిపారు.

## ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న డాక్టర్ గజ్జల






నమస్తే హైదరాబాద్ : సత్తెనపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్నారు సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

జూన్ 3న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి సత్తనపల్లి నియోజకవర్గ పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు దిశా నిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో స్టేట్,జిల్లా, పట్టణ, ప్రజా ప్రతినిధులు, పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి!

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



నమస్తే హైదరాబాద్ : ,మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను, సిబ్బంది హాజరు పట్టిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో వచ్చే రోగుల సంఖ్య వారికి అందుతున్న అందుతున్న వైద్య సదుపాయాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో మందుల విభాగాన్ని పరిశీలించి రోగులకు ఇస్తున్న మందులు వివరాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని సీజన్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సరైన వైద్య సదుపాయాలు అందించాలని సిబ్బందికి సూచించారు.

## జెసి గోపాలకృష్ణ రోణాంకిని కలిసిన ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి



నమస్తే హైదరాబాద్ : నగరములోని ప్రకాశం భవనంలో జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ రోణంకి ని ఆయన కార్యాలయంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి శుక్రవారంమర్యాదపూర్వకముగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా లోని పలు సమస్యలు, అభివృద్ధి పనులనుగురించి చర్చించారు.

## ఒకటవ తేదీ నుండి చౌక ధరల డిపో వద్దే రేషన్ తాసిల్దార్ మీసాల

నమస్తే హైదరాబాద్ : వచ్చేనెల జూన్ ఒకటో తేదీ నుండి చౌక ధరల డిపో వద్ద నిత్యవసర సరుకులు కార్డుదారులకు అందుబాటులో ఉంచామని అమరావతి మండల తాసిల్దార్ మీసాల డానియల్ శుక్రవారం తెలిపారు మండలంలోని అన్ని గ్రామాలలో రేషన్ సరుకులు సిద్ధంగా ఉన్నాయని గతంలో ఇచ్చిన విధంగా రేషన్ డీలర్ల వద్ద నిత్యవసర సరుకులు అందుబాటులో ఉంటాయని తెలిపారు మండల ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా తాసిల్దార్ కోరారు



# జూన్ 4న "వెన్నుపోటు దినం" కార్యక్రమాన్ని విజయవంతం చేయండి....

## వైఎస్ఆర్సీపి జిల్లా అధ్యక్షుడు మేరుగ నాగార్జున



**నమస్తే హైదరాబాద్ :** చీరాల: శుక్రవారం చీరాల రామకృష్ణాపురం వైఎస్ఆర్సీపీ కార్యాలయంలో జూన్ 4 వెన్నుపోటు దినోత్సవం కార్యక్రమానికి సంబంధించి విలేఖరుల సమావేశం నిర్వహించారు..

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడు మెరుగ నాగార్జున, వైఎస్ఆర్సీపీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ లు మాట్లాడుతూ లోకేష్ భజన చేసేందుకే తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహిస్తుందని ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారం వచ్చాక ప్రజలకు చేసిందేమీ లేదని, సూపర్ శిక్స్ పథకాలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి ఏడాది దాటినప్పటికీ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఒక్క హామీ కూడా అమలు చెయ్యకుండా వెన్నుపోటు



పొడిచారని అన్నారు.

కుల మత రాజకీయాలకు అతీతంగా గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించారని నేడు కూటమి ప్రభుత్వం వైఎస్ఆర్సీపీ నాయకులపై కుట్రపూరితంగా కేసులు పెట్టీ వేదిస్తుందని అన్నారు.ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ వైఎస్ఆర్సీపీ పిలుపు మేరకు వెన్నుపోటు ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా జూన్ 4వ తేదీన మండల తహసీల్దారు,జిల్లా అధికారులకు వినతి పత్రాలు అందిస్తామని అన్నారు..

ఇప్పటికైనా చంద్రబాబు ప్రజలను వంచించడం మాని ఇచ్చిన హామీలు అమలు చేయాలని వైఎస్ఆర్సీపీ నాయకులను వేధించడం మానుకొని ప్రజా పాలనపై దృష్టి పెట్టాలని హితువు పలికారు..

ఈ కార్యక్రమంలో గవిని శ్రీనివాసరావు, బొనిగల జై సన్ బాబు,చీమకుర్తి బాలకృష్ణ, బత్తుల అనిల్,వాసిమల్ల వాసు, ఆసాది అంకాల రెడ్డి, కావూరి రమణారెడ్డి,సాదు రాఘవ, మేరీ బాబు, చిన్ని లీల, బొడ్డు సుబ్బారావు, షేక్ కబీర్, పిన్నపరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బుర్ల సాంబశివరావు, కోడూరి ప్రసాద్ రెడ్డి, కాసాని రాము, తేళ్ల రాంబాబు, ఎన్ రాజకుమార్, కంప అరుణ్ ,కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# పుణ్య శ్లోక అహల్య భాయ్ త్రి శతబ్ది ఉత్సవం

**నమస్తే హైదరాబాద్ :** పుణ్య శ్లోక అహల్య భాయ్ త్రి శతాబ్ది ఉత్సవాన్ని స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా శుక్రవారం జరిగి%శీ%ది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన కావలి పట్టణ భాజపా పూర్వ అధ్యక్షులు కుట్టు బోయిన బ్రహ్మానందం యాదవ్ హాజరై అహల్యాబాయి జీవిత విశేషాలను జాతి పునర్నిర్మాణం కోసం ఆమె చేసిన త్యాగాలను వివరించారు. మరుగునపడిన మహనీయుల చరిత్రను వెలుగులోకి తీసుకొని వచ్చిన భారత ప్రధాని నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలనుతెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నాదుల రాఘవయ్య నియోజకవర్గ సమన్వయకర్త ఘట్టమనేని హరిబాబు పట్టణ శాఖ అధ్యక్షులు మన్నేపల్లి వరప్రసాదరావు గుడ్లూరు , కందుకూరు రూరల్ వివి పాలెం మండల అధ్యక్షులు ఇన్నమూరి సుధాకర్ చల్ల వెంకటరాజా కూచిపూడి డేవిడ్ కరుణ సీనియర్ నాయకులు ఉన్నం భాస్కరరావు ఏ మాల్యాద్రి నాయుడు బొర్రా కోటేశ్వరరావు నవ్వులూరి రాజేష్ కవర్తపు మల్లికార్జునరావు ఆర్ఎస్ఎస్ కంద సంఘ చాలక్ తన్నీరు మల్లికార్జునరావు మరియు ఆకురాతి బలరామకృష్ణమూర్తి కవర్తపు మల్లికార్జునరావు మహిళా నాయకురాలు కే సాధన సీనియర్ నాయకులు ఆడారి ఎలమందయ్యా తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా వ్యాప్తంగా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ ఆదేశాలతో " సివిల్ రైట్స్ డే " నిర్వహణ

## చట్టాలు, పౌర హక్కుల గురించి గ్రామీణుల్లో అవగాహన



**నమస్తే హైదరాబాద్ :** అనంతపురం జిల్లాలో ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా శుక్రవారం పోలీసులు " సివిల్ రైట్స్ డే " ( పౌర హక్కుల దినోత్సవం) ను నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సంబంధిత సి.ఐ లు, ఎస్సైల ఆధ్వర్యంలో పోలీసులతో పాటు రెవెన్యూ, తదితర ప్రభుత్వ విభాగాలు సంయుక్తంగా వెళ్లి రాజ్యాంగంలోని చట్టాలు, పౌర హక్కుల గురించి ప్రజలకు అవగాహన చేశారు. తాజాగా ఏవైనా సమస్యలున్నాయ అంటూ ఆరా తీయడంతో పాటు కొన్నింటికి పరిష్కారం చూపారు.

# 20 మందికి సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ..



**నమస్తే హైదరాబాద్ :** నగరములోని మాగుంట కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ. 27,77,268/- ల విలువగల చెక్కులను 20 సీఎం సహాయ నిధి ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి శుక్రవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

# అదిగో చిరుత.. ఇదిగో స్మార్ట్ స్టిక్.

కాలినడకన తిరుమలకు వెళ్లే భక్తుల రక్షణ కోసం స్మార్ట్ స్టిక్స్ అందుబాటులోకి తెచ్చింది %ఋణ%. నడక మార్గం ఇరువైపులా కెమెరా ట్రాప్లు, స్టాటిక్ కెమెరాలు, మోషన్ సెన్సార్ కెమెరాలను వినియోగిస్తోంది. వన్యమృగాల బెడదకు చెక్ పెట్టేలా స్మార్ట్ స్టిక్స్ వినియోగిస్తోంది. భక్తులకు రక్షణగా వచ్చే సెక్యూరిటీ సిబ్బంది కోసం ఈ స్మార్ట్ స్టిక్స్ కొనుగోలు చేసింది. స్మార్ట్ స్టిక్స్లో ఉండే టార్చ్ అటవీ జంతువుల కదలికలను గుర్తిస్తుంది. అందులో ఉండే అలారం ఆన్ చేస్తే, జంతువులు భయపడి తిరిగి అడవిలోకి వెళ్లిపోతాయంటున్నారు టీటీడీ సిబ్బంది. అడవి జంతువులు మనుషుల సమీపంలోకి వచ్చినప్పుడు స్మార్ట్ స్టిక్కు ఉన్న బటన్ నొక్కుతారు టీటీడీ సిబ్బంది. ఇందులోని అలారం మోగితే జంతువులు పరుగులు పెడతాయి. చిరుత లాంటి క్రూర మృగాలు మరీ దగ్గరకు వస్తే, వాటికి షాక్ ట్రీట్మెంట్ ఇచ్చే ఫెసిలిటీ కూడా ఈ స్మార్ట్ స్టిక్లో ఉంది.అలిపిరి నడక మార్గంలో ఏడో మైలు నుంచి నరసింహస్వామి గుడి వరకు చిరుతల సంచారం ఉంటుంది. గతంలో కూడా అక్కడే చిరుతల దాడులు జరిగాయి. 20 స్మార్ట్ స్టిక్లతో ఈ ప్రాంతంలో టీటీడీ సిబ్బంది పహారా కాస్తారు. సాయంత్రం 6 కాగానే,టీటీడీ సిబ్బంది స్మార్ట్ స్టిక్లు ధరించి, అలిపిరి మెట్ల మార్గంలో ఏడో మైలు దగ్గరకు చేరుకుంటారు. శ్రీవారి భక్తుల బృందాలకు నరసింహ స్వామి గుడి దాకా తోడు వస్తారు. మూడు బ్యాచ్ల భక్తులకు, ప్రతి నిత్యం ఇలా రక్షణ కల్పిస్తారు. మరో 20 స్మార్ట్ స్టిక్లను సిబ్బందికి అందుబాటులోకి తేనుంది టీటీడీ.



# రేషన్ షాపులను తనిఖీ చేసిన తాహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్



**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా కారంపూడి మండలంలోని గ్రామాల్లో రేషన్ షాపులను తహసీల్దార్. వెంకటేశ్వర్లు నాయక్ శుక్రవారం తనిఖీ చేశారు. నిల్వ ఉన్న స్టాక్ వివరాలను అయన అడిగి తెలుసుకున్నారు. తూకం కాటాలు సరిగా ఉన్నాయా.. లేవా %శ్రీ%అని పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జూన్1 నుంచి ప్రజలందరికీ రేషన్ బియ్యం, సరకులను రేషన్ షాపుల ద్వారానే సరఫరా జరుగుతుందని ఆయన అన్నారు. ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి షాపుల వద్ద సరకులు తీసుకోవాలని సూచించారు. ఈ మార్పుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. లబ్ధిదారుల ప్రతి ఒక్కరికి రేషన్ సరుకులు అందేలా చూస్తామని అయన అన్నారు.

# ఏఐటియుసి కందుకూరు నియోజకవర్గ మహాసభ



**నమస్తే హైదరాబాద్ :** , పట్టణంలోని ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు మహాసభ జరుగుతుందని ఎఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు మురళి, ఆనంద్ మోహన్ ఒక సంయుక్త ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం రాకముందే కార్మికుల కష్టాల పరిష్కారం కోసం ఏర్పడి 100 సంవత్సరాలు దాటిన ఆనాడు ఈనాడు భవిష్యత్తులో సైతం కార్మిక పక్షాన అలుపెరగని పోరాటాల ముద్దు పెట్టగా కార్మిక పక్షపాటిక ముందుకు సాగుతుందని అన్నారు. అలాంటి చూసి మహాసభలకు పట్టణంలోని కార్మికులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కార్మిక లోకానికి పిలుపు ఇచ్చారు.

# రహదారులకు మహర్దశ

మునుగోడు నియోజకవర్గంలో అస్తవ్యస్తంగా ఉన్న గ్రామీణ ప్రాంత రోడ్డుకు మహర్దశ కలగనుంది. రోడ్ల మరమ్మతులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. మునుగోడు నియోజకవర్గంలో గుంతలు పడి కంకర తేలిన రోడ్ల మరమ్మతులకు నోచుకోనున్నాయి. గ్రామీణ ప్రాంత రోడ్లకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డి కృషితో రూ.164.85 కోట్ల నిధులు మంజూరయ్యాయి. నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల రోడ్లకు నిధులు మంజూరు కావడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రోజురోజుకు పెరుగుతున్న వాహనాల సంఖ్య పెరుగుతుంది. ఈ నేపథ్యంలో రహదారులపై వాహనాల రద్దీ పెరిగింది. దీనిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో రహదారులను 3.75 మీటర్ల నుంచి 5.5 మీటర్ల వరకు వెడల్పు పెంచాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డి అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంతరెడ్డి, మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే రాజగోపాల్రెడ్డి సూచనతో మొదటగా మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో 3.75 మీటర్ల నుంచి 5.5 మీటర్ల వరకు వెడల్పు పెంచుతూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మునుగోడు నియోజకవర్గంలోనీ 43 రోడ్లకు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ సీఆర్ఆర్ 2024-25 నిధుల నుంచి రూ.163.85 లక్షలు మంజూరయ్యాయి. దీంతో టెండర్లు పిలిచి త్వరలో పంచాయతీరాజ్ అధికారులు పనులు ప్రారంభించనున్నారు.

# ఎన్ కౌంటర్లన్నీ ప్రభుత్వ హత్యలే

## - ప్రజా సంఘాల ఆరోపణ
## - జాంద్రపేటలో సజ్జా వెంకట నాగేశ్వరరావు సంస్మరణ సభ






**నమస్తే హైదరాబాద్ :**
చీరాల: శుక్రవారం ఉదయం చీరాల మండలం జాంద్రపేట గ్రామంలోని శ్రీ చౌడేశ్వరి దేవాంగ కళ్యాణమండపం ప్రాంగణంలో కుటుంబ సభ్యులు, అమరుల బంధుమిత్రుల సంఘం ఆధ్వర్యంలో వెంకట నాగేశ్వరరావు సంస్మరణ సభ నిర్వహించారు. అమరుల బంధుమిత్రుల సంఘం నాయకులు అంజమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సభలో నాగేశ్వరరావు సోదరుడు సజ్జా శ్రీనివాసరావు మాట్లాడుతూ, మా సోదరుడు విద్యాభ్యాసం చేస్తూనే రాడికల్ ఉద్యమం పట్ల ఆకర్షితుడై ప్రజల కోసం ఉద్యమంలోకి వెళ్లిపోయాడని, ఊపిరి ఉన్నంతవరకు ప్రజల కోసం పోరాడి ప్రాణత్యాగం చేశాడని అందుకు తోబుట్టువులుగా గర్వపడుతున్నామని తెలిపారు.

చీరాల నియోజకవర్గ అభివృద్ధి సాధన సమితి ప్రతినిధి శీలం రవికుమార్ మాట్లాడుతూ ప్రజల సమస్యలపై గొంతేతి ప్రశ్నించడమే అర్బన్ నక్సలైట్, మావోయిస్టు అయితే మేము మావోయిస్టు అని చెప్పుకోవడానికి వినపడబోమని నిరంతరం ప్రజల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు మా కలం వినిపిస్తామని ఆయన అన్నారు.

బీసీ ఫెడరేషన్ఉం టుకూరి వెంకటేశ్వర్లు, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ మేకల ప్రసాద్, దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం నాయకులు వై. వెంకటేశ్వర్లు, నిర్బంధ వ్యతిరేక పోరాట కమిటీ రవిచంద్ర, ప్రొఫెసర్ కారుమంచి విజయ కుమార్, భారత్ బచావో నవజ్యోతి తదితరులు పాల్గొని ప్రసంగించారు. సంస్మరణ సభ ఆసాంతం భావోద్వేగాలకు లోనై జరిగిన ప్రసంగాలు సభికులను ఆలోచింపచేసాయి. వందలాది మంది ప్రజలు ఈ సభలో పాల్గొని సజ్జా వెంకట నాగేశ్వరరావుకు ఘన నివాళులర్పించారు.

# పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్!ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**నమస్తే హైదరాబాద్ :** పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం 27 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ .24.56 లక్షల చెక్కులన ఇంటూరి నాగేశ్వరరావు బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిది వరం లాంటిదని, రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు.. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేదల వైద్య విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆరోగ్య శ్రీ పరిధిలోకి రాకుండా ఉండేటటువంటి జబ్బులకు వైద్యం చేయించుకున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం చేస్తున్నారని, ఇటువంటి మంచి ప్రభుత్వాన్ని గెలిపించుకున్నందుకు ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని తెలియజేశారు. సీఎం సహాయం చెక్కులు అందుకున్న లబ్ధిదారులందరూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఏం ఎల్ ఏ ఇంటూరినాగేశ్వరరావులకు ప్రత్యేకంగా ధన్యవాదాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహ, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, నాదేళ్ల వెంకట సుబ్బారావు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సైదారావును అభినందించిన చంద్రబాబు



**నమస్తే హైదరాబాద్ ::** పెదకూరపాడు మండలం లగడపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు వట్టికూటి సైదారావుని చంద్రబాబు మహానాడులో అభినందించారు సైదారావు మూడు రోజులు మహానాడులోనే గడిపారు ఈ సందర్భంగా సైదారావు తన అభిమాన నాయకుడు చంద్రబాబును కలిసి పెదకూరపాడు నియోజకవర్గ పరిస్థితులు గురించి వివరించారు పార్టీని మరింతగా పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని సైదారావుకు చంద్రబాబు సూచించారు

# సునీల్ కు నివాళి అర్పించిన అర్తిమల్ల



**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు మండలం ముసాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి యాక్టివ్ గా పనిచేసిన కార్యకర్త సునీల్ శుక్రవారం గుండె నొప్పితో మరణించగా సునీల్ భౌతికాయానికి నివాళి అర్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు పెదకూరపాడు మండల పార్టీ అధ్యక్షుడు రమేష్. సునీల్ మట్టి ఖర్చులు నిమిత్తం వారి కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం రమేష్ అందించారు గ్రామానికి చెందిన దాసరి రాంబాబు మరొక ఐదు వేలు ఆర్థిక సహాయం అందజేశారు నివాళులు అర్పించిన వారిలో బెల్లంకొండ గోపాలరావు, వడ్లమూడి అప్పారావు, మద్దినేని సత్యనారాయణ, గల్లా బాబురావు తదితరులు ఉన్నారు



**నమస్తే హైదరాబాద్ :** మార్కాపురంలోని గోల్డ్ షాప్ లో మహిళ చేతివాటం...యజమానిని ఏమార్చి చోరీ కి పాల్పడ్డ మహిళ..ఆలస్యంగా సిసి ఫుటేజ్ లో గుర్తించిన షాప్ యజమాని. చోరికి పాల్పడ్డ మహిళలు తర్లుపాడు మండలం బుడ్డపల్లెకు చెందిన వారిగా గుర్తింపు..కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు....

# మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్ ని పరిశీలించిన ఎమ్మార్వో చిరంజీవి

**నమస్తే హైదరాబాద్ :**
ఆర్టీసీ అధికారులతో కలిసి ఆర్టీసీ బస్టాండ్ పరిసరాలు పరిశీలన
బస్టాండ్ లో అసంపూర్తిగా ఉన్న టాయిలెట్లు పరిసరాలు చూసి ఆర్టీసీ అధికారులతో అసహనం
తక్షణం ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించిన ఎమ్మార్వో చిరంజీవి.....



# బాపట్ల ప్రజలు జూన్ 1 నుండి రేషన్ దుకాణాల వద్దే బియ్యం, సరుకులు తీసుకోవాలి



**నమస్తే హైదరాబాద్ :**
దివ్యాంగులు, వృద్ధులకు ఇంటివద్దకే బియ్యం,సరుకులు
బాపట్ల తహసీల్దార్ సలీమాలి బాపట్ల మండలంలోని రేషన్ కార్డుదారులు జూన్ 1వ తేదీ నుంచి రేషన్ దుకాణాల వద్ద సరుకులు తీసుకోవాలని శుక్రవారం తహసీల్దార్ సలీమా తెలిపారు. డీలర్లు రేషన్ కోసం వచ్చే కార్డుదారులను క్యూలో నుంచో పెట్టవద్దని సూచించారు. సరుకులు ఇచ్చిన అనంతరం రసీదులు వెంటనే ఇవ్వాలని అన్నారు. దివ్యాంగులు, వృద్ధులకు డీలర్లు ఇంటి వద్దకే వచ్చి సరుకులు ఇస్తారని చెప్పారు.ఇకపై ఆదివారాల్లో కూడా రేషన్ షాపులు పని చేస్తాయి. ఎవరైనా వారం రోజుల లోపల, అంటే 1వ తేదీ నుంచి 15వ తేదీ మధ్య ఎప్పుడైనా వెళ్లి రేషన్ తీసుకోవచ్చు అని తహసీల్దార్ సలీమా తెలిపారు.లి

# వైసీపీ పల్నాడు జిల్లా సెక్రటరీగా భాష




**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా సత్తనపల్లి నియోజకవర్గం రాజుపాలెం మండలం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన షేక్ బాషా పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సెక్రటరీగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శుక్రవారం నియమించారు ఈ సందర్భంగా సత్తనపల్లి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయనను వైసిపి నియోజకవర్గ నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా భాష మాట్లాడుతూ నామీద బాధ్యత ఉంచిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని నాకు ఈ పదవి రావడానికి కారణమైన నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు భాషా అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు రాజుపాలెం మండలం వైసిపి కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు, అనుపాలెం సర్పంచ్ బండి కోటి నాగిరెడ్డి , వట్టే శివారెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సినిమా



## బాలయ్య పక్కన నటించి.. ఆఖరికి ఆ ఇంటికే కోడలిగా వెళ్లిన స్టార్ హీరోయిన్..

సినిమా ఇండస్ట్రీలో నందమూరి ఫ్యామిలీకి ఓ ప్రత్యేక గుర్తింపు ఉంది. దివంగత ఎన్టీఆర్ నుంచి నేటి ఎన్టీఆర్ వరకు ఎంతో మంది హీరోలు ఈ ఫ్యామిలీ నుంచి వచ్చారు. అయితే ఎన్టీఆర్ తర్వాత హీరోగా ఆ రేంజ్ లో గుర్తింపు తెచ్చుకున్నారు నందమూరి బాలకృష్ణ. సమర సింహారెడ్డి, నరసింహనాయుడు, చెన్నకేశవ రెడ్డి లాంటి ఫ్యాక్షన్ సినిమాల్లో నటించి ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకున్నాడు. ప్రస్తుతం టాలీవుడ్ లో ఉన్న సీనియర్ హీరోల్లో ఫుల్ స్పీడ్ లో సినిమాలు చేస్తున్నది బాలయ్య ఒక్కరే. ఈ ఏడాది డాకు మహారాజ్ తో మరో బ్లాక్ బస్టర్ కొట్టిన ఆయన ఇప్పుడు అఖండ 2 సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నారు. కాగా 100కు పైగా సినిమాల్లో నటించిన బాలయ్య ఎంతో మంది స్టార్ హీరోయిన్లతో స్క్రీన్ షేర్ చేసుకున్నారు. అయితే అందులో ఒక హీరోయిన్ మాత్రం.. తనకు దగ్గరి బంధువు అవుతుంది. ఒకప్పుడు బాలయ్యతో కలిసి నటించిన హీరోయిన్ ఆ తర్వాత అదే బాలకృష్ణకు వరుసకు కోడలు అయ్యింది. ఆమె ఎవరో కాదు లేడీ సూపర్ స్టార్ విజయశాంతి.అప్పట్లో బాలకృష్ణ- విజయశాంతిలది సక్సెస్ ఫుల్ కాంబినేషన్. రౌడీ ఇన్ స్పెక్టర్, నిప్పురవ్వ లాంటి హిట్ సినిమాలు వీరి కాంబోలో చ్చాయి. సినిమాల సంగతి పక్కన పెడితే.. విజయశాంతి.. 1988లో ఎమ్వీ శ్రీనివాస్ ప్రసాద్ అనే వ్యక్తిని వివాహం చేసుకుంది. ఆయనకు బాలకృష్ణకు మధ్య చాలా మంచి అనుబంధం ఉంది. బాలయ్యకు, శ్రీనివాస్ ప్రసాద్ వరుసకు కొడుకు అవుతాడు. బాలకృష్ణ పెద్దబావ గణేష్ రావుకు శ్రీనివాస్ స్వయానా మేనల్లుడు. ఈయనకు బాలయ్యకు మధ్య కూడా మంచి స్నేహం ఉంది. ఆ ఫ్రెండ్ షిప్‌తోనే బాలకృష్ణతో కలిసి ఓ సినిమా చేయాలని.. యువరత్న ఆర్ట్స్ స్థాపించి నిప్పురవ్వ సినిమాను తెరకెక్కించాడు. ఆ సినిమాలో హీరోయిన్ రోల్ కోసం స్వయంగా విజయశాంతి దగ్గరకు వెళ్లారు ప్రసాద్. అలా వారి పరిచయం కాస్తా ప్రేమగా మారింది. ఆ తర్వాత పెళ్లి బంధంగా మారింది. అలా విజయశాంతితో స్క్రీన్ షేర్ చేసుకున్న బాలకృష్ణ ఆ తర్వాత వరుసకు ఆమెకు మావయ్య అయ్యారు.



## ఆరోగ్యానికి ఏది మంచిది..? నిపుణులు ఏం చెబుతున్నారు..?



బెల్లాన్ని తక్కువ స్థాయిలో మాత్రమే ప్రాసెస్ చేస్తారు. అది సహజ స్వరూపంలోనే ఎక్కువగా ఉంటుంది. ఇక పంచదార విషయానికి వస్తే.. అది పూర్తిగా రిఫైన్ చేయబడిన పదార్థం. దీని తయారీలో ఉండే సహజ పోషకాలు పూర్తిగా పోతాయి. అందువల్ల ఇది శరీరానికి ఏ ప్రయోజనమూ ఇవ్వదు.. కేవలం తీపి మాత్రమే అందిస్తుంది.బెల్లంలో మన ఆరోగ్యానికి అవసరమైన ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు లభిస్తాయి. ఇవి శరీరంలో రక్తహీనతను తగ్గించడంలో, ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. మరోవైపు పంచదారలో మాత్రం గ్లూకోజ్ తప్ప వేరే పోషకాలు ఉండవు.బెల్లం సహజమైన లాక్సేటివ్ లా పని చేస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో తోడ్పడుతుంది. మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా పాత బెల్లం శరీరానికి ఇంకా మెరుగైన ఫలితాలను అందించగలదు.బెల్లంలో ఉండే ఐరన్, మన శరీరంలోని హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. రక్తహీనతతో బాధపడే వారికి ఇది మంచి సహాయకారి.బెల్లం తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న ఆహార పదార్థం. అంటే దీన్ని తీసుకున్న తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగవు. ఇది మధుమేహ వ్యాధి ఉన్నవారికి మంచిది. ఇక పంచదార విషయానికి వస్తే.. దాని గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా ఎక్కువగా ఉంటుంది. తినగానే రక్తంలో షుగర్ స్థాయిలు ఒక్కసారిగా పెరిగిపోతాయి. ఇది ఆరోగ్యానికి ముప్పుగా మారుతుంది.ప్రస్తుత కాలంలో మనం తినే రిఫైన్డ్ పంచదారతో తయారైన పదార్థాల వాడకం పెరగడం వల్లే షుగర్, బరువు పెరగడం, గుండె సమస్యలు వంటి వ్యాధులు పెరుగుతున్నాయి. దీని వల్ల ఆరోగ్యంపై చెడు ప్రభావాలు ఎక్కువవుతున్నాయి.తీపి రుచి కోసం పంచదారకు బదులుగా బెల్లాన్ని వాడటం ఆరోగ్యానికి చాలా మేలైన ఎంపిక. బెల్లం సహజంగా తయారవుతూ.. శరీరానికి అవసరమైన పోషకాలు అందిస్తుంది. కాబట్టి రోజువారీ ఆహారంలో బెల్లాన్ని సరైన విధంగా వినియోగిస్తే ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవడంలో సహాయపడుతుంది.

## బ్రెయిన్ షార్ప్ గా ఉండాలంటే ఇలా చేయండి..



మన మెదడు చక్కగా పనిచేయాలంటే కొన్ని ముఖ్యమైన రోజువారీ అలవాట్లను పాటించడం చాలా అవసరం. ముఖ్యంగా జ్ఞాపకశక్తి బలపడాలంటే శరీరానికి విశ్రాంతి, సరైన ఆహారం, వ్యాయామం, మానసిక ప్రశాంతత కీలకమవుతాయి. ఒక మంచి విషయం మనం మర్చిపోతే.. నిద్ర సరిగ్గా లేకపోవడం ఒక కారణం కావచ్చు. మన మెదడు రాత్రి నిద్రలో విశ్రాంతి తీసుకునే సమయంలోనే మనం రోజంతా అనుభవించిన విషయాలను జ్ఞాపకాలుగా భద్రపరుస్తుంది. 7 నుంచి 8 గంటల నాణ్యమైన నిద్ర జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో చాలా ముఖ్యమైనది.ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ బి, విటమిన్ ఇ లాంటి పోషకాలు మెదడుకు ఆహారంగా పనిచేస్తాయి. ఇవి మెదడు పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి. ముఖ్యంగా కొవ్వు చేపలు (సాల్మన్, మాకెరల్), బ్లూబెర్రీస్, బాదం, వాల్నట్స్ వంటి గింజలు, తృణధాన్యాలు మెదడుకు పోషణనిస్తాయి.ప్రతి రోజు కనీసం 30 నిమిషాలు వేగంగా నడక లేదా హృదయ స్పందనను పెంచే వ్యాయామం చేయడం వల్ల మెదడుకు రక్తప్రవాహం మెరుగవుతుంది. ఇది ఏకాగ్రతను పెంచడంతో పాటు మానసిక స్పష్టతను కూడా అందిస్తుంది. దాంతో పనులపై మన దృష్టి మరింత కేంద్రీకరించబడుతుంది.మనస్సులో ఒత్తిడి ఎక్కువగా ఉండటం వల్ల జ్ఞాపకాలు గుర్తుంచుకునే సామర్థ్యం తగ్గిపోతుంది. ఆ కారణంగా సంగీతం వినడం, ప్రకృతిలో కొంత సమయం గడపడం లేదా హాబీలను పెంచుకోవడం వంటి పనులు మన మెదడుకు శాంతినిస్తాయి. ఈ అలవాట్లు మన మానసిక ఉల్లాసాన్ని కాపాడతాయి.దీర్ఘ శ్వాస, ధ్యానం, ప్రాణాయామం వంటి మైండ్‌ఫుల్‌నెస్ పద్ధతులు మనస్సుపై ఒత్తిడిని తగ్గించడంతోపాటు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. ఇవి ఏకాగ్రతను పెంచే శక్తివంతమైన సాధనాలు.ఇతరులతో కలిసి ఉండటం, మాట్లాడటం, ఆలోచనలు పంచుకోవడం వంటివి మెదడుకు మంచి వ్యాయామం లాంటివే. స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలివిడిగా ఉండటం, చురుకైన సంభాషణల్లో పాల్గొనడం ద్వారా ఆలోచనా సామర్థ్యం పెరుగుతుంది. ఇది జ్ఞాపకశక్తి తగ్గడాన్ని దూరం చేస్తుంది.జ్ఞాపకశక్తి బలంగా ఉండాలంటే రోజూ పాటించగలిగే చిన్న అలవాట్లే సరిపోతాయి. నిద్ర, ఆహారం, వ్యాయామం, మానసిక ప్రశాంతత.. ఇవన్నీ కలిసినప్పుడు మన మెదడు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా చురుకుగా కూడా ఉంటుంది.

## టాస్ గెలిచిన పంజాబ్.. ఆదిలోనే ముంబైకి ఎదురుదెబ్బ..




ఇండియన్ ప్రీమియర్ లీగ్ (%ఖూా%) 2025 క్వాలిఫయర్-2 మ్యాచ్ ముంబై ఇండియన్స్ వర్సెస్ పంజాబ్ కింగ్స్ మధ్య అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో మొదలైంది. ఈ క్రమంలో టాస్ ఓడిన ముంబై ముందుగా బ్యాటింగ్ చేయనుంది. టాస్ గెలిచిన పంజాబ్ బౌలింగ్ ఎంచుకుంది. మ్యాచ్ ప్రారంభానికి ముందు మోటెరా మెట్రో స్టేషన్ బయట గందరగోళం నెలకొంది. ముంబై ఇండియన్స్ జెర్సీలను అక్కడ ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. దీంతో అభిమానులు జెర్సీల కోసం పరుగెత్తారు. అభిమానుల సంఖ్య పెరుగుతున్నందున, స్టేడియంలోని గేట్ నంబర్ 1 బయట ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు జూన్ 3న జరిగే ఫైనల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (%=జదీ%)తో తలపడుతుంది. ఆర్‌సీబీ జట్టు ఇప్పటికే క్వాలిఫయర్-1 గెలిచి ఫైనల్‌కు చేరుకుంది. ఎలిమినేటర్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌ను ఓడించడం ద్వారా ముంబై క్వాలిఫయర్-2లోకి ప్రవేశించింది.ఈ రెండు జట్లు ప్లేఆఫ్స్‌లో తొలిసారి తలపడనున్నాయి. అదే సమయంలో ఇరుజట్లు ఈ సీజన్‌లో రెండోసారి తలపడనున్నారు. గత మ్యాచ్‌లో పంజాబ్ జట్టు ముంబైని 7 వికెట్ల తేడాతో ఓడించింది.ప్రియాంష్ ఆర్య, జోష్ ఇంగ్లిస్(కీపర్), శ్రేయాస్ అయ్యర్(కెప్టెన్), నెహాల్ వధేరా, మార్కస్ స్టోయినిస్, శశాంక్ సింగ్, అజ్మతుల్లా ఒమర్జాయ్, కైల్ జామీసన్, విజయ్‌కుమార్ వైషాక్, అర్ష్‌దీప్ సింగ్, యుజ్వేంద్ర చాహల్.ముంబై ఇండియన్స్ (ప్లేయింగ్ %శ×%): రోహిత్ శర్మ, జానీ బెయిర్‌స్టో(కీపర్), సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా(కెప్టెన్), నమన్ ధీర్, మిచెల్ సాంట్నర్, రాజ్ బావా, ట్రెంట్ బౌల్ట్, జస్ప్రీత్ బుమ్రా, రీస్ టాప్లీ.

## యార్కర్ కింగ్ బుమ్రాను చీటర్ అంటోన్న టీమిండియా లెజెండరీ స్పిన్నర్!

ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్‌పై ముంబై ఇండియన్స్ గెలిచిన అనంతరం జస్ప్రీత్ బుమ్రా చూపిన అద్భుత బౌలింగ్ ప్రదర్శనపై భారత క్రికెట్ జట్టు మాజీ స్పిన్నర్ ఆర్. అశ్విన్ అసాధారణంగా ప్రశంసలు కురిపించాడు. బుమ్రాను 'చీట్ కోడ్' అని అభివర్ణిస్తూ, ఆయన మైదానంలో చేసే మాయాజాలాన్ని తానే స్వయంగా కూడా పూర్తిగా అర్థం చేసుకోలేనని చెప్పారు. ప్రముఖ %ూజ% గేమ్ 'రోడ్ రాష్' లేదా '%చీఖీూ%' ఆడిన వారెవరైనా చీట్ కోడ్ అంటే ఏమిటో తెలిసే అవకాశం ఉందని పేర్కొంటూ, బుమ్రా అలాంటి ఓ అప్రతిభావంతుడు అని వివరించాడు. ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా కూడా బుమ్రా లాంటి బౌలర్ తన జట్టులో ఉండటం ఒక లగ్జరీ అని పేర్కొంటూ అతని ప్రదర్శనపై గర్వంగా భావిస్తున్నట్లు చెప్పాడు. గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో బుమ్రా తన చివరి రెండు ఓవర్లలో కేవలం 7-8 పరుగులే ఇచ్చి, ప్రత్యర్థి విజయానికి అడ్డుకట్ట వేసిన తీరు అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. బుమ్రా వేసిన యార్కర్లు, స్లో బంతుల మార్పులు, ప్రెజర్ సిచ్యువేషన్లలో చూపిన నిర్ధారణ %-% ఇవన్నీ అతన్ని టీ20 ఫార్మాట్‌లో అపూర్వమైన బౌలర్‌గా నిలబెడుతున్నాయని అశ్విన్ వివరించాడు. బుమ్రాను మాల్కం మార్షల్ లేదా వసీం అక్రమ్‌లతో పోల్చకుండా, ఆయనను ఆయన యుగానికి చెందిన ప్రత్యేక బౌలర్‌గా గుర్తించాలని నిపుణులు, అభిమానులను కోరాడు. "బుమ్రా తన బౌలింగ్‌తో కేవలం మ్యాచులను గెలిపించడమే కాదు, భారతదేశంలో ఫాస్ట్ బౌలింగ్‌ను మరో దశలోకి తీసుకెళ్లాడు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..